## స్వాములను కలిసిన న్యాయవాది విజయ్ కుమార్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ )లి నాయకులు మహంకాళి వెంకట్రావ్, అయన కుమారుడు పృథ్వీలు ఇటీవల అయ్యప్పమాల ధరించి గుంటూరు రూరల్ తక్కెలపాడులో ఉంటూ సోమవారం ఉదయం ఇరుముడి కట్టుకొని శబరిమలైలి బయలుదేరారు. ఈ సందర్భంగా తక్కెలపాడు గ్రామం అయ్యప్ప దేవాలయంలో పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ మధ్యాహ్నం స్వాములను కలిశారు అనంతరం స్వాములతో పాటు సద్ది చేసి ఇరువురికి పూల మాలలు వేసి, పండ్లు అందజేశారు. ఆయన వెంట నాయకులు కారుమంచి గంగరాజు తదితరులున్నారు.

## వీరవల్లి వంశీకి శుభాకాంక్షలు తెలిపిన బయ్యారం నరసింహారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన వీరవల్లి వంశీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నిశంకర శ్రీనివాసరావు ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి %d% పెద్దకూరపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు బయ్యవరం నరసింహారావు పెద్దకూరపాడు మండల జనసేన పార్టీ నాయకులు కొత్తంశెట్టి శివ నాగంజనేయులు కార్యక్రమంలో పాల్గొని వారికి పుష్పం గుచ్చించి శుభాకాంక్షలు తెలియజేశారు

## గ్రంథాలయ ఉద్యమ పోరాట యోధులకు ఘన నివాళులు



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు దుర్గి గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమమునకు పాటుపడిన ప్రముఖులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ నాయకులు గాడిచర్ల హరి సర్వోత్తమ్మ రావు, అయ్యంకి వెంకట రమణయ్య, యస్ఆర్. రంగనాథన్,పాతూరి నాగభూషణం ల చిత్రపటాలకు దుర్గి గ్రంథాలయధికారి పులిబండ్ల వేణుగోపి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేణుగోపి మాట్లాడుతూ వారు గ్రంథాలయ ఉద్యమానికి వారు చేసిన సేవలను కొనియాడారు.పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి పాఠకులకు అవగాహన కల్పించారు. తదుపరి విద్యార్థులకు టీవీలో నీతి కథలు చూపించి గ్రంథాలయాలను ఆకర్షించే విధంగా ప్రేరేపించారు.ఎన్నో ఉద్యమాలు చేసి గ్రంథాలయాల అభివృద్ధి కోసం వారు చేసిన కృషి ఫలితమైన అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏచూరి రమేష్ బాబు టి.లక్ష్మి నారాయణ,యర్రం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిక్వింటా 12వేలు తొకోనుగోలుచేయాలి.!!

**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రిపోర్టర్ సి. రాము :**
వి.వెంకటరాముడుయాదవ్
జిల్లారైతుసంఘముఉపాధ్యక్షులు
ఏపిరైతుసంఘముఅధ్వర్యములో పెద్దవడుగూరుమండల
తహశీల్దార్ కార్యాలయము
దగ్గరనిరసనతధనంతరము తహశీల్దార్ ఉషారాణి మేడమ్ గారికీ వినతిపత్రము
అందించడముజరిగింది
ఈ సంధర్భంగా జిల్లారైతుసంఘము
ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్,
సీపీఐసీనీయర్ నాయకులు వైసూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ,
పెద్దవడుగూరుమండలముతో పాటుతాడిపత్రినీయోజకవర్గములోని అన్నిమండలాలలో పత్తి,వేరుశనగ,మొక్కజోన్న తదితరపంటలుసాగుచేసి ఖరీఫ్ లో సరైన వర్షాలురాక పెట్టినపెట్టుబడికూడరాక రైతులునష్టపోయి అప్పులఊబిలో కూరుకుపోయినారు,
కాని కరువు
మండలాలజాబితాలో మాతాడిపత్రినీయోజకవర్గాన్ని
పాలకపక్షాలు విస్మరించాయి రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి మానీయోజకవర్గప్రాంతములోపత్తి అదికంగా సాగుచేస్తారు గతరెండు మూడు సంవత్సారాలుగా పత్తినిల్వలు గిట్టుభాటులేక పేరుకుపోయినాయి ఎందుకనగా పత్తిక్వింటా 5వేలు నుండి 6వేలుధరఅడుగితే ఎవిధంగా




రైతుకుగిట్టుబాటు అవుతాదో పాలకులు చెప్పాలి అందుకోసము క్వింటా పత్తిధర 12వేలుతో ప్రభుత్వమే రైతుసేవాకేంద్రాలు ద్వారాకోనుగోలుచేయాలి,
మొక్కజొన్న క్వింటా 2500 రూ"తోకోనుగోలుచేయాలిరైతులు ప్రతిసంవత్సరము అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల ఎక్కువతున్నాయి ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది,
అందుకోసముఅరటిధర2వేలుకుపడిపోయిరైతులభాధలుఅంతాఇంతా

# ప్రజల ఆరోగ్య రక్షణలో సీఎంఆర్ఎఫ్ కీలక పాత్ర: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రజల ఆరోగ్య రక్షణలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర చికిత్సకు ఆర్థికంగా

**ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో క్యాంపు కార్యాలయం**
**రూ. 1,40,000ఎల్ వో సి అందించిన ఎమ్మెల్యే ఏలూరి**

వెనుకబడిన కుటుంబాలకు ఇది జీవనాధారంగా ప్రాణదాతగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన యలాగా అంజమ్మకి అత్యవసర వైద్య చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1,40,000 ల ఎల్ వోసి ని ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలకు వైద్య సహాయం అవసరమైనా, నా కార్యాలయం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించేందుకు నేను స్వయంగా పర్యవేక్షిస్తానని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజాసేవా చిహ్నం" అని అన్నారు.అంజమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, నాయకులు బేతపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

-నల్లబర్లీ అదనపు కొనుగోలుకు చర్యలు
-పెండింగ్ బకాయిలు,గోదాం అద్దెలపై చెల్లించండి
-సానుకూల హామీ ఇచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ
-రైతు ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**
రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. సోమవారం సచివాలయంలో ఆయనను కలిసి నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.నల్లబర్లీ కొనుగోలు%-%పెండింగ్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల వద్ద పెద్ద మొత్తంలో నల్లబర్లీ నిల్వగా ఉండడం, ఇటీవల వరదలతో పంట తడిసిపోవడం, సేకరణలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సేకరించిన పొగాకు బకాయిలు కోట్లు రూపాయల్లో పెండింగ్‌లో ఉండడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని తెలిపారు.రైతుల జీవనోపాధి దెబ్బతింటోందని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అదనపు సేకరణకు అనుమతివ్వండి...
ఈ సీజన్‌లో బర్లీ సాగు నిషేధించినప్పటికీ, రైతుల వద్ద ఇప్పటికే ఉన్న పంటను ప్రభుత్వం నిర్దేశించిన పరిమితికి మించి సేకరించేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. కల్లాల్లో, పంట పొలాల్లో ఉన్న పొగాకు పాడైపోకుండా కొనుగోలు చేసి రైతులను రక్షించాలని ఏలూరి కోరారు.

ఉద్యోగుల జీతాలుగోదాం అద్దెలపై...
మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగుల జీతాలు, గోదాంల అద్దెలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కారణంగా వ్యవస్థ స్తంభించిపోతుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

త్వరిత చర్యలకు రాజశేఖర్ హామీ....
ఎమ్మెల్యే ప్రతిపాదనలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించారు. అదనపు కొనుగోలు, బకాయిల విడుదల, జీతాలు-అద్దెల చెల్లింపులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం ః ఎమ్మెల్యే ఏలూరి
భేటీ అనంతరం ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, "పెద్దమనసుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేశాం. రైతుల వద్ద మిగిలి ఉన్న పంట మొత్తాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం. రైతు ముఖంలో చిరునవ్వు నిలవడం మా ప్రభుత్వ అసలు ధ్యేయం" అన్నారు.ఈ భేటీలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మూడోసారి విడాకులు- ముచ్చటగా కటాకటా జీవితం!

మలయాళ బ్యూటీ మీరా వాసుదేవన్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తన ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. టాలీవుడ్‌లో 'గోల్‌మాల్' మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన మీరా, తరువాత 'అంజలి ఐ లవ్ యూ' వంటి సినిమాల్లో నటించి మంచి ఫాలోయింగ్ పొందింది.సినిమాల్లో కెరీర్‌లో విజయాలు సాధించినప్పటికీ, ఆమె వ్యక్తిగత జీవితం సులభంగా సాగలేదు. 2005లో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అశోక్ కుమార్ కొడుకు విశాల్ అగర్వాల్తో పెళ్లి చేసుకున్న ఆమె, కొద్ది కాలానికే విడాకులు తీసుకోవాల్సి వచ్చింది.తర్వాత, విలన్‌గా ప్రసిద్ధి చెందిన జాన్ కొక్కెన్తో 2012లో వివాహం చేసుకున్న ఆమెకు ఒక కుమారుడు జన్మించాడు. కానీ కొన్ని సంవత్సరాల తరువాత, వారు కూడా విడాకులు తీసుకున్నారు.ఆ తర్వాత కెమెరామెన్ విపిన్తో పరిచయం పెరిగి ప్రేమలో పడ్డారు. 2024 మేలో కోయంబత్తూరులో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు.



కానీ, కొద్ది రోజులుగా తమ సంబంధం కొనసాగించలేక, సోషల్ మీడియాలో మీరా విడాకుల విషయాన్ని ప్రకటించింది. ఆమె తన భవిష్యత్తును ఒంటరిగా ముందుకు సాగిస్తూ రూపొందించుకుంటుందని తెలిపింది. ముచ్చటగా, ఇది ఆమె మూడోసారి విడాకులు తీసుకోవడం.

